www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -109 శుక్రవారం 18 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# విలన్ల అరెస్ట్ క్లైమాక్స్‌లోనే

## ఢిల్లీలో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

- కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే
- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు

న్యూఢిల్లీ,**జులై 17 , ప్రజావినికిడి:** పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. **మిగతాది 2లో...**



# నాటో ద్వంద్వ ప్రమాణాలు

- నాటో చీఫ్ వార్నింగ్ పై భారత్ స్పందన
- రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలకు నాటో చీఫ్ హెచ్చరిక
- 100 శాతం సెకండరీ ఆంక్షలు విధిస్తామని స్పష్టీకరణ
- నాటో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందన్న భారత విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ,**జులై 17 , ప్రజావినికిడి:**
రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తే తీవ్ర ఆంక్షలు విధించే అవకాశం ఉందని నాటో (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ హెచ్చరించిన నేపథ్యంలో, భారత్ గట్టి స్పందనను వ్యక్తం చేసింది. ఈ విషయంపై ద్వంద్వ ప్రమాణాలను అనుసరించవద్దని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రంధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. భారత్‌కు ఇంధన భద్రత అత్యంత ప్రాధాన్యత అని, ఈ విషయంలో మార్కెట్‌లో అందుబాటులో ఉన్న అవకాశాలు మరియు ప్రపంచ పరిస్థితుల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటామని ఉద్ఘాటించారు.మార్క్ రూట్, అమెరికా సెనేటర్లతో కలిసి వాషింగ్టన్‌లో జరిగిన ఒక సమావేశంలో, భారత్, చైనా, బ్రెజిల్‌లు రష్యాతో వాణిజ్యాన్ని కొనసాగిస్తే 100 శాతం సెకండరీ ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు**మిగతాది 2లో...**

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు..



- స్పందించిన బండి సంజయ్
- కేసీఆర్ చేసిన పాపాల వల్ల నోటీసులు వచ్చాయన్న బండి సంజయ్
- తనతో పాటు కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపణ
- తనకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానన్న బండి సంజయ్

**2లో.**

# క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా

## సిఎం రేవంత్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక

- అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు
- తనకు డ్రగ్స్ కేసులతో సంబంధాలు ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్న
- ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్
- అసత్య ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డిని కోర్టుకు లాగుతానని హెచ్చరిక



హైదరాబాద్,**జులై 17 , ప్రజావినికిడి:**
:తనపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై కేసు వేస్తానని కెటిఆర్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని కేటీఆర్ అన్నారు. దిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు**మిగతాది 2లో...**

## హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

### గచ్చిబౌలి పిఎస్ కేసు కొట్టివేత




హైదరాబాద్,**జులై 17 , ప్రజావినికిడి:**
తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది. రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసును హైకోర్టు కొట్టేసింది. కాగా, సొసైటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు రేవంత్ రెడ్డి, కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు జూన్ 20న తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా గురువారంఈ కేసు తీర్పు వెల్లడించింది హైకోర్టు. ఫిర్యాదుదారుడు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది.

# ఆమోదయోగ్యమే

## బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

- న్యాయనిపుణలుతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి
- బిఆర్ఎస్ వాళ్లు బిసి ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు
- తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం



హైదరాబాద్,**జులై 17 , ప్రజావినికిడి:**
బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు..**మిగతాది 2లో...**

# ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు

- పునరుత్పాదక ఇంధనాలపై సహకారం
- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్,**జులై 17 , ప్రజావినికిడి:**
పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు- చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. **మిగతాది 2లో...**



## హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సంచలన ఆరోపణలు

హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు ఉన్నారన్న టీసీఏ

ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు ఫిర్యాదు




**2లో.**

# విలన్ల అరెస్ట్ క్లైమాక్స్‌లోనే

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్
అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు
34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు-గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా

.సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా దానితో నాకు సంబంధమున్నట్లు- ఆధారాలున్నాయా దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నానని అన్నారు. నేరుగా నా ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేటీ-ఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. బనకచర్లపై సీఎం అడ్డంగా దొరికారని.. చిట్‌చాట్ పేరుతో తప్పును కప్పిపుచ్చు కునేందుకు యత్నించారని ఆరోపించారు. బనకచర్లపై తాను చేసిన సవాల్‌ను సీఎం రేవంత్ స్వీకరించలేదన్నారు. ఈ అంశంలో ఏపీకి వత్తాసు పలకడాన్ని తప్పుపడుతున్నట్లు- హరీశ్ చెప్పారు.

# బిసి ఆర్డినెన్స్ఆమోదయోగ్యమే

(మొదటి పేజీ తరువాయి)

అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తునట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణలతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధించిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.

# హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సంచలన ఆరోపణలు**

**హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు ఉన్నారన్న టీసీఏ**

**ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు ఫిర్యాదు**

హైదరాబాద్,**జులై 17 , జర్నలిస్ట్ జర్నీ న్యూస్:**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) సంచలన ఆరోపణలు చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో అక్రమాల వెనుక వీరి హస్తముందని ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు.హెచ్‌సీఏ అక్రమాల్లో మరికొందరి పాత్ర ఉందని వారు ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపి జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌లపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.బీఆర్ఎస్ హయాంలో పెద్దల అండదండలతో జగన్‌మోహన్ రావు హెచ్‌సీఏ ప్రెసిడెంట్ అయ్యారని ఫిర్యాదులో పేర్కొన్నారు. క్రికెట్‌కు సంబంధం లేని రాజకీయ నేతల ప్రమేయంపై విచారణ చేయాలని సీఐడీని టీసీఏ అధికారులు కోరారు.హెచ్‌సీఏ అక్రమాల వ్యవహారంపై సీఐడీతో పాటు ఈడీకి కూడా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేసింది. మనీలాండరింగ్ కోణం ఉందని విచారణ జరపాలని టీసీఏ ఫిర్యాదులో తెలిపింది. ఇప్పటికే హెచ్‌సీఏ అక్రమాలపై పూర్తి వివరాలు అందజేయాలని సీఐడీనీ ఈడీ కోరింది.

# నాటో ద్వంద్వ ప్రమాణాలు

(మొదటి పేజీ తరువాయి)

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్‌తో శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకోకపోతే ఈ ఆంక్షలు విధిస్తామని ఆయన తెలిపారు. ఈ హెచ్చరికలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలపై కఠిన సుంకాలు విధిస్తామని చేసిన వ్యాఖ్యలకు అనుగుణంగా ఉన్నాయి.భారత్, రష్యా నుంచి డిస్కౌంట్ ధరలకు చమురు కొనుగోలు చేస్తూ, దేశీయ ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచడంతో పాటు, ఆర్థిక వృద్ధిని నిలకడగా కొనసాగిస్తోంది. భారత్ 80 శాతం చమురు మరియు 50 శాతం సహజవాయువు దిగుమతులపై ఆధారపడుతుంది. ఈ నేపథ్యంలో, భారత్‌కు ఇంధన భద్రత కీలకం. అయితే, నాటో సభ్య దేశాలైన టర్కీ, హంగరీ, స్లోవాకియా వంటి దేశాలు కూడా రష్యా నుంచి ఇంధన దిగుమతులు చేస్తున్నాయని, వీటిపై నాటో మౌనంగా ఉంటోందని భారత్ గుర్తు చేసింది. ఈ ద్వంద్వ ప్రమాణాలపై జైస్వాల్ ప్రత్యేకంగా హెచ్చరించారు.కేంద్ర ఇంధన మంత్రి హర్దీప్ సింగ్ పురీ గతంలో, రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ చమురు ధరలు స్థిరంగా ఉన్నాయని, లేకపోతే బ్యారెల్‌కు 120-130 డాలర్లకు చేరేవని వెల్లడించారు. ఈ సందర్భంగా, భారత్ తన ఇంధన వనరుల విషయంలో జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేసింది

# సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు



హైదరాబాద్,**జులై 17 , ప్రజావినికిడి:**
డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ- ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్య, ఆలయ కమిటీ- అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు..



హైదరాబాద్,**జులై 17 , ప్రజావినికిడి:**
మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన పాపాల కారణంగానే ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ నెల 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇవ్వాలంటూ జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయనకు లేఖ రాశారు. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి హైదరాబాద్‌లోని లేక్ వ్యూ అతిథి గృహానికి రావాలని సూచించారు.
ఈ లేఖపై బండి సంజయ్ స్పందిస్తూ, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చినట్లు తెలిపారు. తనతో పాటు తన కుటుంబం, సిబ్బంది ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. పడకగదిలో దంపతుల మాటలను కూడా ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారని మండిపడ్డారు. తనకు తెలిసిన, తన వద్ద ఉన్న సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని ఆయన అన్నారు.

# అధికారులకు కాసులు పెట్టు..

# అక్రమ నిర్మాణాలు కట్టు..

## నోటీసులు ఇవ్వరు అంత సెటిల్మెంట్ల రూపంలోనే..

## అక్రమ నిర్మాణాలే జిహెచ్ఎంసి అధికారుల ఆదాయ వనరులా.?

## అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన పట్టించుకోని సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు..

## ప్రజా పాలనలో టౌన్ ప్లానింగ్ అధికారులకు అవినీతికాసుల కనకవర్షం..

## అధికారుల అవినీతిపై చర్యలు తీసుకోవడంలో జోనల్ కమిషనర్ రవి కిరణ్ పూర్తిగా విఫలం..



**ప్రజావినికిడి,(సికింద్రాబాద్):**
సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఉన్న డివిజన్లో అధికార ప్రతిపక్ష పార్టీల కార్పొరేటర్ల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానిక ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు నామమాత్రంగా నోటీసులతో కాలయాపన చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులతో రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతూ అందిన కాడికి కాసులను రప్ప రప్ప తమ జేబుల్లో వేసుకుంటున్నారని అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన జోనల్ కమిషనర్,ఉప కమిషనర్ కు ఫిర్యాదు చేసిన చైన్ మాన్ ల మాటలు వింటూ అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోరా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అక్రమ నిర్మాణాలలో ఉన్నత అధికారులకు కూడా భారీగా వాటాలు అందడం వల్లనే జిహెచ్ఎంసి నియమ నిబంధనలను ఉల్లంఘించిన సిబ్బంది అధికారులపై చర్యలు తీసుకోవడం లేదంటూ స్థానికులు మండిపడుతున్నారు.

ప్రజా పాలన లో టౌన్ ప్లానింగ్ అధికారులకు చైన్ మాన్ లకు ఆడిందే ఆట పాడిందే పాటగా అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారని కాసులు కనపడితే అక్రమ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు కండ్లకు కనపడుటలేవా.? అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దినపత్రికల్లో అక్రమ నిర్మాణాల పై కథనాలను ప్రచురించిన అధికారుల్లో మాత్రం ఏమాత్రం చలనం లేదని,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత టౌన్ ప్లానింగ్ అధికారుల్లో మార్పు తీసుకొస్తానని చెప్పిన అధికారులలో మాత్రం మార్పు అసలు రావటం లేదని,భారీగా అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తూ కోట్లు సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చిలకలగూడలోనే నాగులూరి పార్కు పక్కన పక్కింటి నెంబర్ 11%-4-%322/20/6 ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా నిర్మాణం జరుగుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం మారిన ప్రభుత్వ అధికారుల్లో మాత్రం మార్పు రాలేదని, ముఖ్యమంత్రి పదేపదే అధికారులకు అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇస్తున్న వాటిపై చర్య తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

హైకోర్టు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు చేపట్టాలని చెప్పిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని అక్రమ నిర్మాణదారులకు టౌన్ ప్లానింగ్ అధికారులే సలహాలు సూచనలు ఇస్తున్నారని మీకు అండగా మేము ఉంటామని ఎవరు ఎన్ని ఫిర్యాదులు చేసిన,ఏమి చెప్పినా డోంట్ కేర్ అని అక్రమ నిర్మాణాల పై అక్రమ ఆదాయమే మాకు ముఖ్యమని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అధికారుల జేబుల్లో కోట్లలో కాసులు నింపుకుంటున్న అధికారులపై ఏసీబీ, విజిలెన్స్ అధికారులు, సిసిపి, జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### కమిషనర్ కర్ణన్ జారీ చేసిన సర్క్యులర్ చెత్తబుట్ట దాఖలేనా.?

గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ గా కర్ణన్ బాధ్యతలు స్వీకరించాక కఠిన నిర్ణయాలు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించకూడదని అక్రమ నిర్మాణాలను సీజ్ చేయాలని సర్క్యులర్ జారీచేసిన సర్కిల్ పరిధిలో ఏసీపీలో జోన్ పరిధిలో జోనల్ సిపిలు అసలు లెక్కచేయడం లేదని సర్క్యులర్ ఎక్కడ అమలు చేయడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై అధికారులు ఎవరి మాట వినవద్దని చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై శాఖా పరమైన చర్య తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎక్కడ పాటించడం లేదని ఇకనైనా గ్రేటర్ హైదరాబాద్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాల పై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




## ఉత్తమ ఫార్మాసిస్టుగా వరప్రసాద్..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ సరూర్ నగర్ లో ఫార్మసిస్ట్ గా పని చేస్తున్న వరప్రసాద్ జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## వరద నీటి సమస్యను పైప్ లైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్



ప్రజావినికిడి,(నాగోల్):గురువారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని అరుణోదయ కాలనీ రోడ్ నెంబర్ 6 లో 16 లక్షల వ్యయంతో వరద నీటి కాలువ పైప్ లైన్ పనులను ప్రారంభించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ కార్పొరేటర్ మాట్లాడుతూ,చాలా సంవత్సరాల నుండి ఈ సమస్య ఉండడం వలన కాలనీలోని అపార్ట్మెంట్స్ ఇళ్లలోకి వర్షపు నీరు రావడం జరిగింది.ఈ సమస్య కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది వారు వెంటనే స్పందించి అధికారులు దృష్టికి తీసుకెళ్లి పని ప్రారంభించడం జరిగింది

## పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ అజెండా

### -మంత్రి పొంగులేటి



**సత్తుపల్లి/జులై 17 , ప్రజావినికిడి:**
పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ప్రధాన అజెండా అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా, స్థానిక అధికారులు తో కలిసి పెనుబల్లి మండలం పాత కుప్పెనకుంట్ల గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన కొత్త గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తోందని, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడి సొంతం అయ్యేలా ఉగాది నుండి సన్న బియ్యం పథకాన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తూ, మొదటి విడతలో రూ. 22,500 కోట్లతో 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. ఇది ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్యపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. రైతులకు బలమైన తోడు: సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా పథకంలో పెట్టుబడి సాయం ఎకరాకు రూ. 10,000 నుంచి రూ. 12,000కు పెంచి, రైతుల ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు. ప్రజల మద్దతు అవసరం: అనేక పథకాలు ప్రజలకు అందిస్తూ, ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయని, అందుకు ప్రజలు, రైతులు, మహిళలు ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసిన ప్రభుత్వం, సత్తుపల్లి నియోజకవర్గానికి అదనంగా 1,500 ఇళ్లు మంజూరు చేసిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భీమా, రైతు భరోసా, సన్న వడ్లకు మద్దతు ధరతో బోనస్ లాంటి పథకాలు పారదర్శకంగా అర్హులైన వారికి అందుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, తహసీల్దార్ నారాయణ మూర్తి, ఎంపీడీవో అన్నపూర్ణ, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు





## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

**ప్రజావినికిడి,(అమీన్పూర్):** నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలకు సైతం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి రక్షిత మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట రెయిన్బో మెడోస్ కాలనీలో మంచినీటి నల్ల కనెక్షన్లను గురువారం ఉదయం ఆయన ప్రారంభించారు. అనంతరం ఐలాపూర్ గ్రామంలో పది లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో ఇటీవల విలీనమైన గ్రామాలలో గల కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు.మంచినీటి సమస్య పరిష్కారానికి అమీన్పూర్ పరిధిలో రిజర్వాయర్ల నిర్మాణాలు పూర్తి కావడంతో పాటు.. పంపిణీ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విలీన గ్రామాల పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కృష్ణ,శ్రీకాంత్, గోవింద్,కాలనీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా ఆలయాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..!



**ప్రజావినికిడి,(హయత్ నగర్):** బోనాల పండుగ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా నేడు హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ బోనాల పండుగ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి భూగర్భ డ్రైనేజ్ అదేవిధంగా రోడ్డు సదుపాయం సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా ఆలయాల వద్ద త్రాగునీరు, విద్యుత్ దీపాలు, అధిక రద్దీ ఉన్నచోట్ల బారికేట్స్ ఏర్పాటు చేయాలని,వారు సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి,నాగోల్ కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్,బి.ఎన్ రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామేశ్వరం బండ లోని ఇందిరమ్మ గృహ కల్పన సింగల్ బెడ్ రూమ్ లో

# విద్యుత్ సమస్యను తీర్చిన తాజా మాజీ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి..

**ప్రజావినికిడి,(సంగారెడ్డి):** సంగారెడ్డి పటాన్చెరు నియోజకవర్గం రామేశ్వరం బండ లోని ఇందిరమ్మ గృహ కల్పన సింగల్ బెడ్ రూమ్ లో విద్యుత్ సమస్యను తీర్చిన తాజా మాజీ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి గత కొన్ని రోజులుగా ఓవర్ లోడ్ వలన ఫీజులు చెడిపోవడం ట్రాన్స్ఫారాలు చెడిపోవడం అలాగే కరెంటు తీగలు తెగిపోవడం జరిగాయి. దీనితో కరెంటు లేక సింగల్ బెడ్ రూమ్ లో ఉన్నటువంటి నివాసికులు చాలా ఇబ్బందులు గురయ్యారు.అందుకు కాలనీవాసులు కలిసి తమ సమస్యను తాజా మాజీ అంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. అందుకుగాను అంతిరెడ్డి దీనిని దృష్టిలో ఉంచుకొని కరెంటు



స్తంభాల నుండి వైర్లను తీసేసి నేరుగా అపార్ట్మెంట్లోని పానెల్ బోర్డు లో నుంచి కరెంటును అందించడం జరిగింది. దీనివలన విద్యుత్ అంతరాయం కలగకుండా ట్రాన్స్ఫర్లు చెడిపోకుండా ఉంటాయని తాజా మాజీ సర్పంచ్ అంతిరెడ్డి తెలిపారు.



## వర్షం నీటి సమస్య పై అధికారుల దృష్టి సారించండి..

### కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్..



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** అంబర్ పేట్ డివిజన్ పరిధిలోని పటేల్ నగర్,నరేంద్ర నగర్ లో వర్షం నీటి,సివరేజ్ డ్రైనేజీ సమస్యపై అధికారులు వెంటనే సమస్య పరిష్కరించాలని వాటర్ వర్క్స్ జిఎం డి జీ యం విజ్ఞప్తి చేశారు.గతంలో జిఎం రామకృష్ణ, డీజీఎం విష్ణువర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో గురువారం అంబర్పేట్ డివిజన్ కు జిఎం శ్రీధర్ రెడ్డి,డీజీఎం విష్ణువర్ధన్ రెడ్డి వచ్చి పటేల్ నగర్ నరేంద్రనగర్ లను సందర్శించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ,వర్షం నీరు వచ్చినప్పుడు వర్షం నీరు,సివరేజ్ రెండు ఒకే చోట కలిసి పటేల్ నగర్,నరేంద్ర నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటునర్ అనీ వీలైనంత తొందరగా ఈ సమస్యను పరిష్కరించాలని అదేవిధంగా మోహిని చెరువు నుంచి వచ్చే నలల వల్ల పటేల్ నగర్ ప్రేమ్ నగర్ తదితర ప్రాంతాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా డివిజన్లో చేపట్టవలసిన డ్రైనేజ్ సమస్యలు నూతన అభివృద్ధి పనులు పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా అధికారులు కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలకు పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆమునూరి సతీష్,జీ. మల్లేష్ యాదవ్,జాకీ బాబు,సలీం,ఏ ఈ ప్రదీప్ కుమార్ వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలి..

### ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.. కిషన్ నగర్ లో ఘనంగా మైసమ్మ బోనాలు..

### పాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపైన ఉండాలని ప్రజలందరు ఆయురారోగ్యాలతో సంతోషాలతో ఉండేలా అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.షాద్ నగర్ నియోజకవర్గం ఫరుక్ నగర్ మండలంలోని కిషన్ నగర్ గ్రామంలో జరుగుతున్న మైసమ్మ బోనాల పండుగ పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్,మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి శివరాజ్ యాదవ్, మాజీ ఎంపిటిసి కట్ట వెంకటేష్ గౌడ్,నాయకులు మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,సంజీవరెడ్డి, రవి,పాండు,లింగం యాదవ్,శ్రీనివాస్ గౌడ్,అల్వాల ఆంజనేయులు,రాజు, భీమయ్య,రఘు భువనగిరి,ప్రవీణ్ గౌడ్,సురేష్ యోగి,ప్రభాకర్,బుజ్జిబాబు నాయక్, యాదయ్య,దినేష్ సాగర్,మధు తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ 15వ వార్షికోత్సవం లో

# పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(కొత్తపేట):** కొత్తపేట డివిజన్ లోని హోసన్న మందిర్ నందు ఎల్బీనగర్ ఫాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ 15వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,ఇట్టి వేడుకలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని,ఆ యేసు క్రీస్తు కృప ప్రజలందరిపై ఉండాలని,ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు.అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఆనంద్,దయనంద్,రావు,ప్రసాద్,సుదర్శన్ మరియు చర్చివెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,దైవ సేవకులు,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాల్లో

# అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం..

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యేప్రకాష్ గౌడ్..షాద్ నగర్ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** శంషాబాద్, కొత్తూరు మండలాల గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.గురువారం కొత్తూరు మండల పరిధిలోని పిల్లోని గూడా గ్రామంలో సి ఆర్ ఆర్ నిధుల ద్వారా మంజూరైన బిటి రోడ్డు నిర్మాణానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. పిల్లోని గూడా గ్రామం నుండి తిమ్మాపూర్ రైల్వే గేటు మీదుగా నానాజీ పూర్ వరకు వెయ్యనున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులకు ఇద్దరు ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్,వీర్లపల్లి శంకర్ లు మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. గ్రామాలకు రోడ్ల సౌకర్యం సక్రమంగా లేక అభివృద్ధి పూర్తిగా కు%శీ%ట్టుబడిపోయిందని వివరించారు.రవాణా



వ్యవస్థ సక్రమంగా ఉంటేనే గ్రామీణ ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని, స్థానికంగా పరిశ్రమలు వచ్చేందుకు వీలు ఉంటుందని వివరించారు.ఇప్పటికే గ్రామాలలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు,బీటీ రోడ్డు పనులు ముమ్మరంగా చేపడుతున్నట్లు తెలిపారు.నాణ్యత ప్రమాణాలతో కూడిన రోడ్డు నిర్మాణ పనులను సంబంధిత కాంట్రాక్టర్లు చేపట్టాలని, నిర్మాణ



పనుల్లో నాణ్యత లోపాలు ఉంటే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ తాజా మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజు ముదిరాజ్,కొత్తూరు మండల పార్టీ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి,మున్సిపల్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,నందిగామ మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహులు తోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# ఏ.బి.ఫిల్లింగ్ స్టేషను ప్రారంభించిన

## ఎమ్మెల్యే లు సబితా ఇంద్రారెడ్డి..సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ చౌరస్తా వద్ద నూతనంగా నెలకొల్పిన ఏ.బి.ఫిల్లింగ్ స్టేషను ప్రారంభించిన మాజీ మంత్రి వర్యులు,మహేశ్వరం శాసనసభ్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి అలాగే ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినియోగదారులకు



నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అయిలేని యాదగిరి రావు,భీమ సాయికుమార్,నాయకులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,సత్యంచారి,బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,నర్సింహారావు,రవిముదిరాజ్ జక్కిడి రఘువీర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ సీఐ ఎలక్షన్‌రెడ్డి సస్పెండ్..

**హెచ్‌సీఏ వ్యవహారంలో ఓవరాక్షన్..**

**హెచ్‌సీఏ అక్రమాల వ్యవహారంలో ఏసీబీ సోదాల సమాచారాన్ని లీక్ చేశారనే ఆరోపణ..**

**హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్ కు సహకరించినట్టు విచారణలో వెల్లడి..**

**సీఐ ఎలక్షన్ రెడ్డి ని టెర్మినేట్ చేయాలని ప్రజల డిమాండ్..**

**దేవరాజ్ అరెస్ట్ కు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం..**




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
పోలీసు శాఖలో కొంతమంది అధికారులు అధికారం అడ్డం పెట్టుకొని ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేయడంతో పాటు రాజకీయ నాయకులకు తొత్తులుగా మారి ఉద్యోగ ధర్మాన్ని అమ్ముకోవడం లేదా నిరుపయోగం చేయడం జరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పోలీసు శాఖలో అధికారులు అవినీతిపరులైతే పరిస్థితి సమాజంపై చాలా తీవ్రంగా ఉంటుందని అందులో భాగంగా కొంతమంది అధికారుల వ్యవహారం చాలా ఇబ్బందికరంగా మారుతుంది. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపవలసిన పోలీసు శాఖ అధికారులు అక్రమార్కులకు అండగా ఉంటూ అమాయకులను బలి చేయడం పై వాళ్ళ మనసేలా ఒప్పుకుంటుందో వాళ్లకే తెలియాలి. నికార్సైన పోలీసుగా ఉండాలని చాలామంది కోరుకుంటారు. కొంతమంది దానినే అడ్డం పెట్టుకొని అవినీతి అక్రమాలు చేస్తూ శాఖకు చెడ్డ పేరు తెస్తున్నారు.
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) స్కామ్ విషయంలో పలువురి పేర్లు బయటకు వస్తున్నాయి.ఉప్పల్ సీఐ ఎలక్షన్‌రెడ్డిపై తాజాగా సస్పెన్షన్ వేటు పడింది.ఇక హెచ్‌సీఏ జనరల్ సెక్రెటరీ దేవరాజు అరెస్టుకు కూడా సీఐడీ రంగం సిద్ధం చేసింది. దేవ్‌రాజ్‌కు సహకరించిన ఎలక్షన్‌రెడ్డి సీఐడీ సమాచారాన్ని ముందుగానే లీక్ చేసినందుకు సస్పెండ్ అయ్యారు.హెచ్‌సీఐ అక్రమాలపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మరోసారి సీఐడీకి ఫిర్యాదు చేసింది. ఇందులో రాజకీయ నాయకుల ప్రమేయంపై కూడా విచారణ జరపాలని కోరింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో అక్రమాల వెనుక కేటీఆర్,కవిత హస్తముందని,సీఐడీ డీజీ చారుసిన్హాకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. హెచ్‌సీఏ అక్రమాల్లో మరికొందరి పాత్ర ఉందని,విచారణ జరిపి జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌లపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో పెద్దల అండదండలతో జగన్‌మోహన్ రావు హెచ్‌సీఏ ప్రెసిడెంట్ అయ్యారన్నారు.ఇలా ఉద్యోగ ధర్మాన్ని వీడే అధికారులను పర్మినెంట్ గా ఉద్యోగం నుంచి తొలగించాలని లేకుంటే తిరిగి ఉద్యోగంలో చేరిన తర్వాత మరిన్ని అవినీతి అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని టెర్మినేట్ చేస్తే విధులు నిర్వహించే అధికారులకు భయం ఏర్పడి సక్రమంగా నిర్వహిస్తారని ప్రజలు కోరుతున్నారు.

## నాసా స్పేస్ కాంటెస్ట్ 2025లో

# శ్రీ చైతన్య విద్యార్థుల విజయ దుందుభి..




ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ పట్టణంలో ఇటీవల అమెరికాలో నాసా అంతర్జాతీయ స్థాయిలో ఎన్ఎస్ఎస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025లో స్థానిక శ్రీ చైతన్య విద్యార్థులువిజయ ప్రభంజనం సృష్టించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఏజీఎం భాస్కర్ రెడ్డి అలాగే కోఆర్డినేటర్ రఘుబాబు విచ్చేసి విద్యార్థులను అభినందించారు.వారి చేతుల మీదుగా మోమెంటులనుఅందించారు. ప్రపంచవ్యాప్తంగా 25 దేశాల విద్యార్థులు పాల్గొన్నారు.దానిలో భారత్ కు మొత్త0 బహుమతులు లభించగా అందులో 30 వరకు శ్రీ చైతన్య విద్యార్థులు కైవసం చేసుకున్నారు. జాతీయస్థాయిలో మొదటి స్థానాన్ని రాష్ట్రస్థాయిలో మూడవ స్థానాన్ని దక్కించుకున్న అందుకు ప్రిన్సిపల్ ఆనంద్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.విద్యార్థులు అందరికీ అభినందనలు తెలుపుతూ వారికి నాసా సర్టిఫికెట్ మొమెంటోలను అందిస్తూ దీనికి సహకరించిన తల్లిదండ్రులను యాజమాన్యాన్ని అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆనంద్ మాట్లాడుతూ,జాతీయ అంతర్జాతీయ రాష్ట్రస్థాయిలో నిర్వహించే ప్రతి పరీక్షలోనూ శ్రీ చైతన్య విద్యార్థులు ప్రథమ స్థానంలో ముందుంటుంది అని తెలిపారు.

# తెలంగాణలోని వివిధ జిల్లాల్లో భారీ వర్షం



హైదరాబాద**జులై 17 , ప్రజావినికిడి:**
హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. దీనితో రోడ్లన్నీ జలమయమయ్యాయి. కూకట్‌పల్లి, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, ప్రగతి నగర్, బోయినపల్లి, మారేడ్‌పల్లి, కాప్రా, ఈసీఐఎల్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, ఉప్పల్, బోడుప్పల్, మేడిపల్లి మొదలైన ప్రాంతాల్లో అధిక వర్షం కురిసింది. అనేక ప్రాంతాల్లో మోకాలి లోతు వరకు నీరు నిలిచిపోయింది.పలు చోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు ట్రాఫిక్‌లో చిక్కుకొని అవస్థలు పడ్డారు. తార్నాక, హబ్సిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అధికంగా ఉంది.భారీ వర్షం కారణంగా వాహనదారుల ఇబ్బందులను తగ్గించేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. హైడ్రా సిబ్బంది సైతం రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

## హుజూరాబాద్ లో టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను

# పంపిణీ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**హుజురాబాద్/జులై 17 , ప్రజావినికిడి:**
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచనకు కారణం ప్రజా సంగ్రామ యాత్రేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.గురువారం బండి సంజయ్ మాట్లాడుతూ విద్యార్థుల మొట్ట మొదటి ఇష్టమైన ఆస్తి సైకిల్. ఆ ఆస్తిని నేను మీకు అందజేస్తున్నా. ఇది ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఇస్తున్న గిఫ్ట్. సక్రమంగా వినియోగించుకోవలన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం గొప్ప కార్యాన్ని చేయాలని ప్రధాని మోదీ పదేపదే స్పూర్తిదాయకమైన సందేశం ఇస్తుంటారని, అందులో భాగంగానే 'మోదీ గిఫ్ట్' పేరుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే కరీంనగర్, సిరిసిల్లలో సైకిళ్లను పంపిణీ చేశామన్నారు. హుజూరాబాద్ లో పంపిణీ చేశామని గుర్తు చేశారు. ఈ మూడు ప్రాంతాల్లో ప్రతి ఒక్క విద్యార్థికి సైకిల్ అందిన తరువాతే ఇతర నియోజకవర్గాల్లో పంపిణీ చేస్తాంమని, దాదాదాపు 20 వేలకుపైగా సైకిళ్లను పంపిణీ చేశామాన్నారు. ఇది నా సొంత ఆస్తి కాదు. ప్రభుత్వ నిధులు కాదు. కొన్ని సంస్థలు, దయార్థ్ర హృదయులు ఇచ్చిన సీఎస్సార్ ఫండ్ తో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తునామాని వివరించారు.



**సైకిల్ ఇవ్వాలనే ఆలోచన ఎందుకు వచ్చిందంటే....**
నేను పేదరికం నుండి వచ్చిన. నాకు చిన్నప్పుడు సైకిల్ తొక్కాలనే కోరిక ఉండేది కాదు. కొనే స్థోమత లేకుండే. మా నాన్న పదేపదే అడిగితే 15 పైసలు ఇచ్చేవారు. ఆ పైసలతో గంట సేపు కిరాయికి సైకిల్ తీసుకుని తొక్కేవాడిని. నేను ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్న సమయంలో 1650 కి.మీల దూరం పాదయాత్ర చేసిన. పాలమూరులో యాత్ర చేస్తున్న సమయంలో ఓ ఊరికి వెళ్లి కూలీలను కలిసిన. ఆ పక్కనే ఉన్న గుడిసెను చూపి ఇది కూలిపోయే గుడిసె. ఆ ఇంట్లో ముసలమ్మ, ఓ మానసిక వికలాంగుడైన బాలుడు ఉన్నాడు. స్కూల్ కు వెళ్లడం లేదని అతనిని పిచ్చోడిగా ముద్ర వేశారు. కానీ ఆ బాబును చూస్తే చాలా యాక్టివ్ గా కన్పించిండు. అతనిని పిలిచి నువ్వు స్కూల్ కు పోవాలంటే ఏం చేయాలి? నీ ఫ్రెండ్స్ ఎవరు? అని అడిగిన. అప్పుడు సార్... నా ఫ్రెండ్స్ అందరి దగ్గర సైకిళ్లున్నాయి. నేను సైకిల్ తొక్కాలని వెళితే దగ్గరకు రానీయడం లేదు. అందుకే నాకు స్కూల్ కు వెళ్లాలన్పించడం లేదు. అని అంటే సైకిల్ ఇప్పిస్తే స్కూల్ కు వెళతావా? అని అడిగితే ఎగిరి గంతేసి వెళతానని చెప్పారు. నేను వెంటనే సైకిల్ షాపుకు తీసుకుని సైకిల్ ఇప్పించా. అప్పటి నుండి ఆ అబ్బాయి రెగ్యులర్ గా స్కూల్ కు వెళుతున్నాడు. నా పాదయాత్రలో వేలాది మంది పిల్లలకు చెప్పులు కూడా లేకుండా ఎండలో తిరిగిన దృశ్యాలు కన్పించినయ్. కొన్ని వేల మందికి చెప్పులు కొనించిన. ఇయాళ నేను ఎంపీగా గెలిచానంటే 50 శాతం పిల్లలే కారణం. వాళ్లే నాకు ఓట్లేయించి గెలిపించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు స్కూల్ కు వెళ్లాలంటే ఇంటి నుండి చాలా దూరం నడిచి వెళ్తున్నారు. ఆటోలు, బస్సుల్లో వెళదామంటే పైసలుండవు. సొంతంగా బండి కొనే స్థోమత ఉండదు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ పిల్లలకు స్పెషల్ క్లాస్ లు ఉంటాయి. దీంతో చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టినం. ఈ సైకిళ్ల పంపిణీ సక్సెస్ ఫుల్ గా జరుగుతోంది. దేశవ్యాప్తంగా సానుకూల చర్చ జరుగుతోంది.విద్యపట్ల మోదీ ప్రభుత్వానికి ఉన్న



చిత్తశుద్ధిని వివరించాలి. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే.ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. మోదీ 11 ఏళ్ల పాలనలో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశారు. మోడీ ప్రధాని అయ్యాక భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు క్రుషి చేస్తున్నారు.త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ నుండి 6వ తరగతి వరకు 'మోదీ కిట్స్' ను పంపిణీ చేస్తాం. ఒక స్కూల్ బ్యాగ్ తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, రబ్బర్ ను 'మోదీ కిట్స్' పేరుతో అందిస్తా. తప్పనిసరిగా వినియోగించుకుని బాగా చదువుకుని రాణించాలని విద్యార్థులను కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్, విద్యాశాఖ అధికారులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలను విడుదల చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**తల్లాడ/జులై 17 , ప్రజావినికిడి:**
సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరావు విడుదల చేశారు. గురువారం తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్ఎస్పి అధికారుల సమక్షంలో గంగ పూజ కార్యక్రమం నిర్వహించి సిరిపురం మేజర్ కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేశారు అనంతరం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా రావడం వలన రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. తల్లాడ పట్టణంలో వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కి ఘనంగా స్వాగతం పలికారు. వారి కృషి వల్ల గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకి రావడం పట్ల తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాగమయి దయానంద్



విజయ కుమార్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు కాప సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతి రెడ్డి, యువ నాయకుడు జక్కంపూడి కిషోర్, రాయల రాము, కృష్ణయ్య, రమేష్, ఎర్రి కృష్ణారావు, ప్రసాద్, గోపయ్య, రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమాన కార్యకర్తలు పాల్గొన్నారు.

# హద్దుమీరుతున్న నేతల

# రాజకీయ భాష !

**జులై 17 , ప్రజావినికిడి:**
రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్ల అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్ల అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్లు కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తున్నారు. సన్నాసి, లుచ్చా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్ల పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జనగ్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు.
ప్రొపెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్చనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగుప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క



అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ములా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది.? తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్లు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసరుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉండడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా నిర్వహించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

# బీహార్‌లో నితీష్ ఉచిత వల

## 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆఫర్



**పాట్నా,జులై 17 , ప్రజావినికిడి:**
బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో నితీష్ ప్రభుత్వం ఓటర్లపై ఉచితాల వలను ప్రయోగించింది. ప్రజలకు 125 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని గురువారం ప్రకటించారు. మొదటి నుండి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరలకు విద్యుత్‌ను అందిస్తున్నాము. ఇప్పుడు ఆగస్ట్ 1 నుండి అంటే జులై బిల్లు నుండే రాష్ట్రంలోని గృహ వినియోగదారులు 125 యూనిట్ల విద్యుత్ వరకు ఎలాంటి నగదు చెల్లించాల్సి అవసరం లేదు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 1.67కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎక్స్‌లో పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో గృహాల పైకప్పులపై లేదా ప్రభుత్వ స్థలాల్లో సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. కుటీ-ర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటు-ంబాలకు, సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన వారికి ప్రభుత్వం తగిన మద్దతును అందిస్తుందని తెలిపారు. అంటే గృహ వినియోగదారులు ఇకపై 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటు-వంటి ఖర్చు భరించాల్సిన అవసరంలేదని, రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలో 10,000 మెగావాట్ల వరకు సౌరశక్తి అందుబాటు-లో ఉంటుందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) నేత, మాజీ డిప్యూటీ- సిఎం తేజస్వీయాదవ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ నేత 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని ప్రకటించడంతో బీహార్ సిఎం నితీష్‌కుమార్ దిగిరావాల్సి వచ్చిందని ఆర్‌జెడి అధికార ప్రతినిధి శక్తి సింగ్ యాదవ్ ఏద్దేవా చేశారు.

# లిక్కర్ కేసులో అసలు దోషి జగన్

## అందుకే ఎదురుదాడి విమర్శలు -మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి



**నెల్లూరు,జులై 17 , ప్రజావినికిడి:**
ఏపీ లిక్కర్ కేసులో అసలు బాస్ జగనేనని ప్రపంచానికి తెలిసిపోయిందని టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ భయంతోనే జగన్ అతి క్రూర మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఘాటు విమర్శలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ డిప్రెషన్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. 'సినిమాల్లో విలన్స్ నరికేయండి.. ఆ నా కొడుకుని అని అంటారు.. నువ్వు కూడా అదే డైలాగ్ చెబుతావా? ఇటువంటి వాళ్లని చూస్తే రాజకీయాల్లోకి ఎందుకొచ్చామా అనిపిస్తుందని అంటూ కామెంట్స్ చేశారు. టీడీపీ ముఖ్య నేతలు ఏమి చేశారని జైళ్లకి పంపారని ప్రశ్నించారు. చంద్రబాబు ఇళ్లు, పార్టీ కార్యాలయంపై దాడులు ఎందుకు చేయించారని నిలదీశారు. జగన్ బుద్ధిమంతుడు.. తాము అరాచకవాదులమా అంటూ ఫైర్ అయ్యారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని విమర్శించారు. 11 సీట్లతో ప్రజలు ఈడ్చికొట్టారు. అసెంబ్లీకి రావంటావా? రిజైన్ చేయి, మీ ఎమ్మెల్యేలతో రిజైన్ చేయించు. సిట్ కేసులో రూ.3200 కోట్లు ఎక్కడికి పోయాయో చెప్పు అంటూ సోమిరెడ్డి సవాల్ చేశారు. ఇన్ని కేసులు ఉన్నా నోరు మెదపవే. నీ మద్యం తాగించి 33 మందిని చంపేశావ్? లక్షల మందిని బెడ్ ఎక్కించావ్?' అంటూ జగన్‌పై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అరాచక పాలన సాగించిన జగన ఇప్పుడు నీతులు పలుకుతున్నారని, మళ్లీ తమదే రాజ్యం అంటూ పోజులు కొడుతున్నారని మండిపడ్డారు. కలలో కూడా ప్రజాలు జగన్‌ను నమ్మరని అన్నారు.

# గతేడాది కూడా ఇద్దరు సిఎంల భేటీతో ఒరిగిందేమిటి

**బడాయి తప్ప పోలవరం,బనకచర్లపై చర్చలేవీ**

**చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారు**

**మీడియా సమావేశంలో అంబటి రాంబాబు**



అమరావతి,**జులై 17 , ప్రజావినికిడి:** ఢిల్లీలో పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తారని చెప్పారు.. కొన్ని నిర్ణయాలు వస్తాయని అందరూ ఎదురు చూశారు.. కానీ ఈ సమావేశంలో అసలు ఏ ధమైన చర్చ జరగలేదు అని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. సీఎంల సమావేశంలో బనకచర్లపై అసలు ప్రస్తావనే లేదు.. వాళ్ళ పత్రికల్లోనే ఏపీలో ఒక రకంగా, తెలంగాణలో మరో రకంగా వచ్చింది.. చంద్రబాబు ఇష్టాగోష్టిగా మాట్లాడి బయటకు వచ్చాక ఉభయ రాష్ట్రాలు నాకు సమానమే అని ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు.. ఇరిగేషన్ మంత్రి రామానాయుడు కార్యాచరణకు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తామన్నారు.. వాళ్ళ మాటలు వింటుంటే సీఎం చంద్రబాబు మోసపు మాటలు చెబుతున్నారని అనకతప్పదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది 7- 7- 24న ప్రగతి భవన్ లో సమావేశమయ్యారు.. విభజన సమస్యల పరిష్కారం కోసం భేటీ అయ్యామన్నారు.. త్వరలో కమిటీ- వేసి తేల్చేస్తామన్నారు.. ఇప్పటికి ఏడాది దాటింది.. మీరు సాధించింది ఏంటి అని అంబటి రాంబాబు ప్రశ్నించారు. ఇక, నీళ్లను రాయలసీమకు తీసుకెళ్లి సస్యశ్యామల చేద్దామన్న ఆలోచన చంద్రబాబు లేదని వైసీపీ నేత అంబటి రాంబాబు విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ప్రాజెక్టులు తప్ప మీరు చేసిందేమీ లేదు.. పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకు వెళ్లాంటే 42 లెవెల్ ఉన్నప్పుడు మాత్రమే సాధ్యం అవుతుంది.. ఇవాళ దాన్ని 41.15 కే చంద్రబాబు అంగీకరించారు.. ఇప్పుడు పోలవరం, బనకచర్లకి 42 నుంచి నీళ్లు ఎలా తీసుకువెళతారు అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2027 వరకు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు.. అక్కడ పనులు మాత్రం ముందుకు వెళ్ళడం లేదు.. డయాఫ్రమ్ వాల్ చాలా ప్రధానమైంది.. 0.65 వెడల్పుతో
వేయాల్సిన డయాఫ్రమ్ వాల్ 0.9 వెడల్పు లో వేస్తున్నారు.. ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ప్రవర్తన సరినది కాదు.. ఆయనకు పోలవరం మీద అసలు ఇం-ట్రెస్ట్ లేదు.. ఆయన దృష్టి మొత్తం మొబలైజేషన్ ఫండ్ మీదే ఉందని మాజీ మంత్రి రాంబాబు ఆరోపించారు. ఎల్లో మీడియా, చంద్రబాబు.. రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. పోలవరం, బనకచర్ల మీదనే రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశమంటూ ఎల్లో మీడియా చాలా రోజులుగా హడావుడి చేశాయి.. తీరా చూస్తే అసలు దీనిమీద చర్చే జరగలేదని అంబటి రాంబాబు అన్నారు. గురువారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఎవరిని మోసం చేయాలని ఇలాంటి పనులు చేస్తున్నారు చంద్రబాబూ? అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు శాలువాలు కప్పి బయటకు వచ్చారు. రెండు రాష్ట్రాలూ నాకు సమానమంటూ బడాయి మాటలు చెప్పి వచ్చేశారు. మంత్రి రామానాయుడు మాత్రం కమిటీ- వేస్తున్నట్టు- చెప్పి మళ్లీ మోసం చేయాలని చూశారు. విభజన సమస్యల పరిష్కారం కోసం అంటూ గతంలో ఇద్దరు సీఎంలు కలిశారు. ఆ రోజు కూడా తెగ బడాయి మాటలు చెప్పారు. తీరా చూస్తే ఏమీ జరగలేదు.

# సమన్వయంతో పరిష్కరించండి

## -ఎంపీడీవో కార్యాలయంలో వెనిగండ్ల సమీక్ష



**గుడివాడ, జులై 17 , ప్రజావినికిడి: :**
గుడివాడ రూరల్ మండల పరిధిలోని అధికారులు సమన్వయంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, కూటమి ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని గ్రామాలవారీగా సమస్యల పరిష్కారానికి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. సంక్షేమ ఫలాలను అందించడంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు బాధ్యతగా పనిచేయాలని వెనిగండ్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో విష్ణుప్రసాద్, మండల తహసీల్దార్ కిరణ్ కుమార్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చాట్రగడ్డ రవి, టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టీడీపీ నేతలు చేకూరు జగన్మోహనరావు, గోకవరపు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమిపై బురదజల్లడమే జగన్ పని

## గతంలో చేసిన అకృత్యాలను మరచి విమర్శలు -జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత



విజయవాడ,**జులై 17 , ప్రజావినికిడి:** కూటమి ప్రభుత్వంపై బురద చల్లాలని జగన్ చూస్తున్నారు అని హోం మంత్రి వంగలపూడి ఆరోపించారు. గతంలో చేసిన అకృత్యాలను మరచి అదేపనిగా జగన్, ఆయన అనుయాయులు విమర్శలు చేస్తున్నారని అనిత మండిపడ్డారు. ఈ మేరకు కృష్ణా జిల్లాలో పర్యటించిన హోం మంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేసింది. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు పర్యటనలను అడ్డుకున్నది మీరు కదా?.. నా మీద ఎస్సీ ఎస్టీ కేసు పెట్టారు.. అవినీతి, అరాచకానికి మీరు విత్తనం వేశారు.. వివేకా హత్యతో ఆ విత్తనం పెరిగింది.. సినిమా డైలాగు బ్యానర్ లో వేస్తే తప్పుకాదు అంటున్నారు.. మరి, గతంలో పట్టాభి బోస్ డీకే అంటే ఎందుకు అరెస్ట్ చేశారు అని ప్రశ్నించారు. మా కార్యకర్తలకు పునకాలు వచాయి.. అందుకే టీడీపీ ఆఫీసుపై దాడి చేశారని అన్నారు.. బోస్ డీకే కూడా సినిమా డైలాగ్ కదా?.. రప్పా రప్పా అంటూ నరుకూతామంటే కేసులు పెట్టారా అని మంత్రి అనిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మా వాళ్ళు నా మాట వినరు అంటూ బెదిరిస్తున్నారా అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. పేర్ని నాని నోటికి వచ్చినట్లు- మాట్లాడుతున్నారు.. కుటుంబ సభ్యులను కూడా విమర్శిస్తున్నారు.. చీకటిలో వేసెయ్యలా.. చంద్రబాబు ఇంకా ఎంతకాలం బతుకుతాడు అంటున్నాడు.. వైసీపీ వాళు దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏం మాట్లాడినా చెల్లుబాటు- అవుతుందని అనుకుంటే ఎలా?.. గత ప్రభుత్వంలో పెట్టిన కేసులపై.. ఇప్పుడు నమోదు అవుతున్న కేసులపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేశారని జగన్ అంటున్నారు.. ఆయన ప్రశాంతి రెడ్డిని ఎలాంటి మాటలు అన్నారో గమనించారా అని అన్నారు. ప్రసన్న వ్యాఖ్యలను కోర్టు కూడా తప్పుబట్టింది.. సొంత చెల్లి కట్టుకున్న చీర గురించి మాట్లాడిన వ్యక్తి జగన్.. ఆయన నుంచి మంచిని ఆశించడం సరికాదు అని వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేసారు.

# మచిలీపట్టణంలో ఉద్రిక్తత

## టిడిపి,వైకాపానేతల బాహాబాహీ

మచిలీపట్టణం,**జులై 17 , ప్రజావినికిడి:**
కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి పేర్ని నాని మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండటంతో.. రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు, శ్రేణులు నిరసనలకు పిలుపునిచ్చారు. పేర్ని నాని వ్యాఖ్యలను నిరసిస్తూ నిన్న ఆయన నివాసానికి సమీపంలో తెలుగు దేశం పార్టీ మహిళ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈ నిరసనలో చీపుళ్లతో పేర్ని కిట్టు-ను కొట్టారు. ఇక, నిన్న టీ-డీపీ ఆందోళనకు నిరసనగా నేడు వైసీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంత్రి కొల్లు రవీంద్ర నివాసరం దగ్గర నిరసన చేపట్టారు. మంత్రి ఇంటి దగ్గర కొల్లు చిత్రపటాన్ని వైసీపీ మహిళ విభాగం నేతలు చీపుళ్లతో కొట్టారు. దీనికి కౌంటర్ గా వైసీపీ నిరసనపై టీ-డీపీ మహిళా నేతలు రామానాయుడు పేట సెంటర్లో పేర్ని నాని దిష్టిబొమ్మ తగలబెట్టారు. దీంతో మచిలీపట్నంలో రాజకీయం వేడెక్కింది. పేర్ని నాని ఇంటి దగ్గర పోలీసులను భారీగా ఏర్పాటు- చేశారు.

# ఫేవరేట్ జట్టును ప్రకటించిన ఆకాశ్ చోప్రా

## గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీకి దక్కని చోటు








భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా తన బెస్ట్ భారత జట్టును ప్రకటించారు. టీమిండియా దిగ్గజ కెప్టెన్లు సౌరవ్ గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీలకు సైతం చోటు కల్పించలేదు. మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్‌ను సైతం పక్కనబెట్టి రవిచంద్రన్ అశ్విన్‌కు తుది జట్టులో చోటిచ్చాడు. ఆకాశ్ చోప్రా బెస్ట్ ప్లేయింగ్ 11 విషయానికి వస్తే.. కెప్టెన్‌గా విరాట్ కోహ్లీని ఎంపిక చేశాడు. కోహ్లీ సైతం టీమిండియా విజయవంతమైన కెప్టెన్‌లలో ఒకడు. అతని కెప్టెన్సీలో టీమిండియా 68 టెస్టుల్లో 40 గెలిచి, 17 మ్యాచుల్లో ఓడిపోయింది. మరో 11 టెస్టులు డ్రాగా ముగిశాయి. సునీల్ గవాస్కర్, వీరేంద్ర సెహ్వాగ్‌లకు ఓపెనింగ్ జోడీగా, మూడోస్థానానికి రాహుల్ ద్రవిడ్, నాలుగో నెంబర్‌లో సచిన్ టెండూల్కర్‌ను ఎంపిక చేశాడు.ఐదోస్థానంలో కెప్టెన్ విరాట్‌ను, వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్, ఆల్‌రౌండర్లుగా కపిల్ దేవ్, అశ్విన్‌ను తీసుకోగా.. దిగ్గజ మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లేతో పాటు ఫాస్ట్ బౌలర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, జహీర్ ఖాన్‌ను ఎంచుకున్నాడు. ఆకాశ్ చోప్రా జట్టులో ఆరుగురు బ్యాట్స్‌మెన్, ఇద్దరు ఆల్ రౌండర్లు, ఓ స్పిన్నర్, ఇద్దరు ఆల్‌రౌండర్లుగా కపిల్ దేవ్, అశ్విన్‌నుఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. ఈ జట్టులో ఉన్న సెహ్వాగ్, సచిన్ సైతం బౌలింగ్ చేయగలరు. ప్రస్తుతం భారత జట్టులో ఆడుతున్న బుమ్రా, రిషబ్ పంత్‌కు మాత్రమే ఆకాశ్ చోప్రా చోటిచ్చాడు. ఇదిలా ఉండగా.. విరాట్, రోహిత్ శర్మ ఇద్దరు టెస్టులకు రిటైర్మెంట్ తర్వాత భారత జట్టు తొలిసారిగా ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 2-1 తేడాతో వెనుకబడింది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు ఈ నెల 23 నుంచి ఇంగ్లండ్‌తో మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్టు ఆడనున్నది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన

## వెస్టిండిస్ విధ్వంసకర బ్యాట్స్‌మెన్ ఆండ్రీ రస్సెల్




వెస్టిండిస్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. వెస్టిండీస్‌తో ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోని తొలి రెండు మ్యాచ్‌లు చివరి మ్యాచు లు కానున్నాయి. 37 ఏళ్ల రస్సెల్ ఐదు మ్యాచ్‌ల సిరీస్ కోసం జట్టులో చోటు దక్కించుకున్నాడు. జమైకాలోని సబీనా పార్క్‌లోని హోంగ్రౌండ్‌లో జరిగే తొలి రెండు మ్యాచులు ఆడి ఇంటర్నేషనల్ క్రికెట్‌కు వీడ్కోలు పలుకనున్నాడు. విండీస్ క్రికెట్ రిటైర్మెంట్‌ను ధ్రువీకరిస్తూ పోస్ట్ చేసింది. 'దాని అర్థాన్ని పదాలు వివరించలేవు. వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో గర్వించదగ్గ విజయాలలో ఒకటి. నేను చిన్నప్పుడు ఈ స్థాయికి చేరుకుంటానని ఊహించలేదు. కానీ , మీరు క్రీడను ఎంత ఎక్కువగా ఆడటం, ప్రేమించడం ప్రారంభిస్తే మీరు ఏమి సాధించగలరో మీరు గ్రహిస్తారు. ఇది నన్ను మెరుగ్గా మారడానికి ప్రేరేపించింది ఎందుకంటే నేను మెరూన్ రంగులో ఒక ముద్ర వేయాలని, ఇతరులకు ప్రేరణగా మారాలని కోరుకున్నాను' అని రస్సెల్ పేర్కొన్నాడు. 'నేను వెస్టిండీస్ తరపున ఆడటం ఇష్టపడతాను. నా కుటుంబం, స్నేహితుల ముందు ఇంట్లో ఆడడం నాకు చాలా ఇష్టం. నా ప్రతిభను ప్రదర్శించడానికి, మరింత ఉత్తమ ప్రదర్శన ఇవ్వడానికి అవకాశం లభిస్తుందికరేబియన్ నుంచి వచ్చే తదుపరి తరం క్రికెటర్లకు రోల్ మోడల్‌గా ఉంటూనే నా అంతర్జాతీయ కెరీర్‌ను ఉన్నతంగా ముగించాలనుకుంటున్నాను' అని పేర్కొన్నారు. రస్సెల్ 2019 నుంచి టీ20 స్పెషలిస్ట్ ప్లేయర్‌గా నిలిచాడు. వెస్టిండిస్ తరఫున 84 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 22.00 సగటు, 163.08 స్ట్రైక్ రేట్‌తో 1,078 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యుత్తమ స్కోరు 71 పరుగులు. 30.59 సగటుతో 61 వికెట్లు తీసుకోగా.. అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 3/19. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు ఏడు నెలల ముందు రస్సెల్ రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇటీవలి కాలంలో రిటైర్మెంట్ ప్రకటించిన రెండో వెస్టిండీస్ విధ్వంసకరమైన ఆటగాడు రస్సెల్. ఇంతకు ముందు నికోలస్ పూరన్ సైతం రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక రస్సెల్ వెస్టిండిస్ తరపున ఒక టెస్టు మాత్రమే ఆడాడు. 56 వన్డే మ్యాచులు ఆడి 27.21 సగటుతో 1,034 పరుగులు చేశాడు. నాలుగు హాఫ్ సెంచరీలు ఉండగా.. 92 నాటౌట్ అత్యుత్తమ స్కోరు. వన్డేల్లో 31.84 సగటుతో 70 వికెట్లు పడగొట్టాడు. అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 4/35. రస్సెల్ 2012, 2016లో ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లను గెలుచుకున్న వెస్టిండీస్ జట్టు సభ్యుల్లో ఒకడు. రస్సెల్ పలు టీ20 లీగ్‌లో కీలకపాత్ర పోషించాడు. 561 మ్యాచ్‌ల్లో 26.39 సగటుతో 9,316 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, 33 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అత్యుత్తమ స్కోర్ 121 నాటౌట్. బౌలర్‌గా 25.85 సగటుతో 485 వికెట్లు పడగొట్టాడు. ఉత్తమ గణాంకాలు 5/15. ఇటీవల యూఎస్ఏ లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ (%బాూఖ=%) తరఫున మేజర్ క్రికెట్ లీగ్ (%మీాజ%)లో ఆడాడు. తొమ్మిది మ్యాచ్‌లు, ఎనిమిది ఇన్నింగ్స్‌లలో 25.20 సగటుతో 126 పరుగులు చేశాడు. బెస్ట్ స్కోర్ 65 నాటౌట్. 32.90 సగటుతో 10 వికెట్లు కూల్చగా.. 3/30 అత్యుత్తమ గణాంకాలు. అయితే ఈ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది. పట్టికలో అట్టడుగున నిలిచింది.

# తొక్కిసలాటకు ఆర్సీబీనే కారణం

## కర్ణాటక ప్రభుత్వం సంచలన నివేదిక



బెంగళూరు (ఆర్సీబీ) నిర్వహించతలపెట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 50 మంది వరకూ గాయపడ్డారు. ఇక ఈ ఘటనపై కర్ణాటక ప్రభుత్వం సంచలన నివేదికను హైకోర్టుకు సమర్పించింది. ఈ రిపోర్ట్‌లో ఆర్సీబీని సిద్ధరామయ్య ప్రభుత్వం నిందించింది.తొక్కిసలాటకు ఆర్సీబీనే కారణమని పేర్కొంది. విజయోత్సవ పరేడ్ విషయంలో ఆర్సీబీ యాజమాన్యం ఏకపక్షంగా వ్యవహరించిందని ఆరోపించింది. పోలీసులను సంప్రదించకుండా పెద్ద ఎత్తున అభిమానులను ఈవెంట్‌కు ఆహ్వానించినట్లు పేర్కొంది. ఈ మేరకు హైకోర్టులో నివేదిక సమర్పించింది. అయితే, ఈ రిపోర్ట్‌ను గోప్యంగా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. ఈ నివేదిక గోప్యతకు ఎలాంటి చట్టపరమైన కారణాలు లేవని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం సమర్పించిన రిపోర్ట్‌ను కోర్టు ఆదేశాల మేరకు బహిరంగంగా విడుదల చేశారు.విజయోత్సవ పరేడ్ కోసం ఆర్సీబీ యాజమాన్యం కేవలం సమాచారం మాత్రమే ఇచ్చిందని ప్రభుత్వం పేర్కొంది. నిబంధనల ప్రకారం ఈవెంట్‌కు ఎలాంటి అనుమతులూ కోరలేదని తెలిపింది. ఐపీఎల్‌లో విజయం అనంతరం ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విక్టరీ పరేడ్ గురించి పోస్టు పెట్టినట్లు తెలిపింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగే ఈ వేడుకకు ఉచిత ప్రవేశమని ప్రకటించింది. దీంతో స్టేడియం సామర్థ్యానికి మించి 3 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఇలాంటి ఈవెంట్‌ల కోసం కనీసం ఏడు రోజుల ముందే అనుమతులు తీసుకోవాలని ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. నిర్వాహకులు సరైన ప్రణాళికలు లేకపోవడం, సంబంధిత అధికారులకు ముందస్తు సమాచారం అందించడంలో విఫలం కావడం వల్లే తొక్కిసలాట జరిగిందని ప్రభుత్వం వెల్లడించింది.

# 5 వేల మందిని తొలగిస్తున్నాం

## లేఆఫ్స్ ప్రకటించిన ఇంటెల్




ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా చిప్ తయారీ సంస్థ ఇంటెల్‌తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ వారంలో 5 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కాగా, ఇంటెల్ 4 వేల మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించనున్నట్లు ఇటీవలే అంచనాలు వెలువడిన విషయం తెలిసిందే. అయితే, 4 వేల మంది కాదని, 5 వేల మందిని తొలగిస్తున్నట్లు సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ వారంలోనే అమెరికా వ్యాప్తంగా తొలగింపులు ఉంటాయని స్పష్టం చేసింది. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా లే ఆఫ్‌లు అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఒరెగాన్, కాలిఫోర్నియాలో ఎక్కువగా తొలగింపులు ఉంటాయని పేర్కొంది. ఇందులో కాలిఫోర్నియా ఆఫీస్ నుంచి 1,935 మంది, ఒరెగాన్ యూనిట్ నుంచి 2,392 మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నట్లు తెలిసింది. అరిజోనా కార్యాలయం నుంచి 696 మందిపై వేటు పడనున్నట్లు సమాచారం. ఈ ఏడాది మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్-బు టాన్‌బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్న ఇంటెల్, తన ఉద్యోగుల్లో 20 శాతానికి పైగా తొలగించాలని యోచిస్తోంది. భాగంగానే లేఆఫ్స్‌ను ప్రకటించి

# స్వల్ప నష్టాల్లో స్టాక్‌మార్కెట్లు




భారత్‌తో ఇండోనేసియా తరహా వాణిజ్యం ఒప్పందం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం మదు పర్లను కలవరపెడుతోంది. అలా అయితే దేశీయ తయారీ రంగానికి ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే రష్యాతో వ్యాపారం చేస్తే వంద శాతం సుంకాలు విధిస్తామని భారత్, చైనాలకు నాటో దేశాలు హెచ్చరికలు చేయడం కూడా మర్కెట్లను కలవరపరుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో కదలాడుతున్నాయి ముగింపు (82, 634)తో పోల్చుకుంటే గురువారం ఉదయం వంద పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల బాట పట్టింది. ఒక దశలో దాదాపు 100 పాయింట్లు కోల్పోయి 82, 532 వద్ద కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 69 పాయింట్ల నష్టంతో 82, 565 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 22 పాయింట్ల నష్టంతో 25, 189 వద్ద కొనసాగుతోంది.సెన్సెక్స్‌లో బ్లూ స్టార్, ఏంజెల్ వన్, ప్రెస్టీజ్ ఎస్టేట్, సోనా బీఎల్‌డబ్ల్యూ, కేఈఐ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, యూనియన్ బ్యాంక్, మ్యాక్స్ ఫైనాన్సియల్, ఎల్‌టీఐ మైండ్ ట్రీ, ఇండియన్ బ్యాంక్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 5 పాయింట్ల స్వల్ప నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 73 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.83గా ఉంది.

# టెక్ మహీంద్రా లాభం రూ.1,140 కోట్లు




న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికం (క్యూ1)లో టెక్ మహీంద్రా ఏకీకృత నికర లాభం రూ.1,140.60 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఇదే కాలానికి ఆర్జించిన రూ.851.5 కోట్ల లాభంతో పోలిస్తే దాదాపు 34 శాతం వృద్ధి కనబరిచింది. కమ్యూనికేషన్స్, రిటైల్, బీఎఫ్ఎస్ఐ విభాగాలు మెరుగైన వృద్ధి సాధించడం ఇందుకు దోహదపడింది. ఈ క్యూ1లో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 2.7 శాతం వృద్ధి చెంది రూ.13,351.2 కోట్లకు పెరిగింది. మార్చితో ముగిసిన త్రైమాసికంతో పోలిస్తే మాత్రం కంపెనీ లాభం 2.2 శాతం, ఆదాయం 0.2 శాతం తగ్గింది. ప్రస్తుతం ఐటీ రంగంలో నెలకొన్న అస్థిర వాతావరణంలో కంపెనీ ప్రణాళికలకు అనుగుణమైన పురోగతిని జూన్ త్రైమాసిక పనితీరు ప్రతిబింబిస్తోందని టెక్ మహీంద్రా సీఈఓ, ఎండీ మోహిత్ జోషి అన్నారు. మరిన్ని ముఖ్యాంశాలు..గడిచిన మూడు నెలల్లో 80.9 కోట్ల డాలర్ల విలువైన కొత్త కాంట్రాక్టులను కంపెనీ దక్కించుకుంది.ఈ క్యూ1లో బీఎఫఎసఐ విభాగం నుంచి ఆదాయంలో వార్షిక ప్రాతిపదికన 4.7 శాతం వృద్ధి నమోదైంది. రిటైల్, లాజిస్టిక్స్, ట్రాన్స్‌పోర్ట్ 3.8 శాతం, కమ్యూనికేషన్స్ 2.5 శాతం వృద్ధి చెందాయి. మాన్యుఫాక్చరింగ్ విభాగ రెవెన్యూ మాత్రం 4 శాతం తగ్గగా.. టెక్నాలజీ, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రెవెన్యూ 3.3 శాతం తగ్గింది.ప్రాంతాల వారీగా చూస్తే, యూరప్ మార్కెట్ నుంచి ఆదాయం 11.7 శాతం పెరగగా.. అమెరికా నుంచి రెవెన్యూ 5.9 శాతం తగ్గింది.ఈ జూన్ 30 నాటికి టెక్ మహీంద్రాలో మొత్తం 1,48,517 మంది పనిచేస్తున్నారు. ఏడాది క్రితంతో పోలిస్తే ఉద్యోగులు నికరంగా 897 మంది పెరిగారు. ఐటీ విభాగ సిబ్బంది సంఖ్య మాత్రం 622 తగ్గుదలతో 79,987గా నమోదైంది. ఐటీ విభాగంలో ఉద్యోగుల వలసల (అట్రిషన్) రేటు 12.6 శాతానికి పెరిగింది.బుధవారం బీఎసఈలో కంపెనీ షేరు 1.94 శాతం పెరిగి రూ.1,609 వద్ద ముగిసింది. కంపెనీ త్రైమాసిక ఫలితాలను మార్కెట్ ట్రేడింగ్ ముగిసిన తర్వాత ప్రకటించింది

# బంగారం కొనాలనుకుంటున్నారా.



బంగారం కొనుగోలు చేయాలనుకుంటున్న వారికి ధరలు భారీ ఊరటనిచ్చాయి. వరుసగా రెండో సెషన్‌లో ధరలు పతనమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ధర స్వల్పంగా తగ్గింది. 24 క్యారెట్ల పుత్తడి ధర రూ.500 తగ్గి తులం ధర రూ.98,870కి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. అదే సమయంలో 22 క్యారెట్ల పసిడి ధర తగ్గి రూ.400 తగ్గి తులానికి రూ.98,400కి చేరుకుంది. వెండి ధర సైతం రూ.1000 తగ్గడంతో కిలో ధర రూ.1.11లక్షలకు పతనమైంది. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ బంగారం ధర ఔన్సుకు 16.41 పెరిగి 3,341.37కి చేరుకుంది. యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికల నేపథ్యంలో గోల్డ్ 3,346కి పెరిగింది. ఈ నెలాఖరు నాటికి ఫార్మారంగంపై సుంకాలు విధించే అవకాశం ఉందని ట్రంప్ పేర్కొన్నారు.దాంతో పాటు సెమీ కండక్టర్లపై అదనపు సుంకాలు విధించే విషయాన్ని అమెరికా పరిశీలిస్తోన్నది. కెనడా, మెక్సికో, యూరోపియన్ యూనియన్‌తో సహా 25 దేశాలపై కొత్త సుంకాలు విధిస్తున్నందున రిస్క్ అపిటైట్ తక్కువగా ఉందని కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా స్పాట్ వెండి దాదాపు 1 శాతం పెరిగి ఔన్సుకు 38.05 డాలర్లకు చేరుకుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బంగారం బలపడుతుండగా.. వెండి తగ్గుతోంది. అన్నింటికంటే ముఖ్యంగా పెట్టుబడిదారుల ఆసక్తి మళ్లీ పెరుగుతోంది. గత కొన్ని వారాలుగా వెండి ఉత్పత్తులలో పెట్టుబడులు కొనసాగుతున్నాయి. ఫ్యూచర్స్ మార్కెట్‌లో ముఖ్యంగా చైనాలో ఓపెన్ ఇంట్రెస్ట్ కూడా పెరుగుతోంది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల గోల్డ్ రూ.99,280 ఉండగా.. 22 క్యారెట్ల పుత్తడి రూ.91వేలుగా ఉన్నది. మరో వైపు వెండి రూ.1.24లక్షలు పలుకుతున్నది.

# వీరమల్లుతో వెలిగిన బుర్జ్ ఖలీఫా

పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'హరి హర వీరమల్లు' సినిమా ఈనెల 24న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. తెలుగుతో పాటు, తమిళ్, హిందీ ఇతర భాషల్లోనూ పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కాబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు పెద్దగా జరగడం లేదు అంటూ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ షూటింగ్ పూర్తి చేయడమే గొప్ప విషయం అయింది. అలాంటిది ఆయన ప్రమోషన్స్‌కు హాజరు అవుతాడా అంటే ఖచ్చితంగా డౌటే అంటున్నారు. కనీసం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అయినా ఆయన వస్తాడా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వీరమల్లు సినిమాకు సోషల్ మీడియాలో అభిమానులు ప్రచారం చేస్తున్నారు. దర్శకుడు జ్యోతికృష్ణ మీడియా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నా పెద్దగా ప్రయోజనం ఉండటం లేదు, నిర్మాత ఎఎం రత్నం సైతం సినిమా ప్రమోషన్స్‌కు ప్రయత్నాలు చేస్తున్నాడు. హీరోయిన్‌గా నటించిన నిధి అగర్వాల్‌ను ముందు పెట్టి ప్రచారం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొత్తానికి వీరమల్లు



సినిమాను జనాల్లోకి తీసుకు వెళ్లడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు అయితే జరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం అయిన బుర్జ్ ఖలీఫాపై స్క్రీనింగ్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. బుర్జ్ ఖలీఫా పై అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్, సెలబ్రిటీల ఫోటోలు, ఇతరు ముఖ్య ఘట్టాలను స్క్రీనింగ్ చేయడం మనం చూస్తూ ఉంటాం. హరి హర వీరమల్లు సినిమాకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో అక్కడ ప్రదర్శించడం అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమా పబ్లిసిటీకి ఇది దోహద పడుతుంది. ఇప్పటికే సినిమా ట్రైలర్‌కి వచ్చిన పాజిటివ్ బజ్ నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెరిగాయి. అంతకు ముందు వరకు ఈ సినిమా ఎలా ఉంటుందో అని పవన్ కళ్యాణ్ అభిమానులు సైతం అనుమానం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వారే ట్రైలర్ అనుకున్నంత బ్యాడ్‌గా ఏమీ లేదు. కనుక సినిమా కూడా బాగానే ఉంటుందేమో అని అంటున్నారు. ఈ సినిమా పబ్లిసిటీ ఇంకాస్త జోరు పెంచితే, ఇతర సెలబ్రిటీలను అయినా ముందుకు తీసుకు వస్తే తప్పకుండా సినిమా భారీ వసూళ్ళ

# సెన్సార్ బోర్డుపై అనురాగ్ కశ్యప్ విమర్శలు



సెన్సార్ బోర్డు ఫిల్మ్ సర్టిఫికేషన్ పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాలీవుడ్ నటి శ్రేయ ధన్వంతరితో పాటు టాలీవుడ్ దర్శకుడు తరుణ్ భాస్కర్ తదితర సినీ ప్రముఖులు సెన్సార్ బోర్డు తీసుకుంటున్న నిర్ణయాలపై విమర్శలు గుప్పించారు. మలయాళ సినిమా 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా విషయంలో సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర పేరు జానకి అని ఉండటం వల్ల అది సీతా దేవికి మరో పేరు అని ఆ పేరు తొలగించాలని సెన్సార్ బోర్డు కోరింది. దీంతో, సెన్సార్ బోర్డును తప్పుబడుతూ పలువురు విమర్శలు గుప్పించారు. తాజాగా ఇదే అంశంపై ప్రముఖ ఫిలింమేకర్, నటుడు అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ... కథలు రాసేటప్పుడు పురాణాల్లోని పేర్లను ఉపయోగించవద్దని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. దీని గురించి మనం ఆలోచించాలని... బతికున్న వ్యక్తుల పేర్లను పాత్రలకు ఎలాగో పెట్టలేము... ఇక మన పాత్రలకు XYZ, 123, ABC అనే పేర్లు పెట్టుకోవాలా అని ప్రశ్నించారు. సెన్సార్ బోర్డు మహారాష్ట్రలో ఉంటుందని... అక్కడ కూర్చున్న వారికి హిందీ సరిగా అర్థంకాదని... దీంతో కొన్ని పదాలను వారు తప్పుగా అర్థం చేసుకుని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుంటారని చెప్పారు.

# కింగ్‌డమ్. అన్న అంటేనే..

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం కింగ్‌డమ్. సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నా రు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, 'హృదయం లోపల' గీతం విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి రెండవ గీతం 'అన్న అంటేనే' విడుదలైంది. 'కింగ్‌డమ్' నుంచి 'అన్న అంటేనే' గీతాన్ని బుధవారం సాయంత్రం విడుదల చేశారు నిర్మాతలు. ఉత్సాహవంతమైన గీతాలతో అందరినీ ఉర్రుతలూగిస్తున్న అనిరుధ్ రవిచందర్.. 'కింగ్‌డమ్' కోసం ఈ భావోద్వేగ గీతాన్ని స్వరపరిచారు. ఈ అద్భుతమైన గీతం హృదయాలను హత్తుకునేలా ఉంది. సోదరభావానికి ఒక వేడుకలా 'అన్న అంటేనే' గీతముంది. వినోదాన్ని అందించే పాటలు ఎన్నో ఉంటాయి. కానీ బంధాలను గుర్తుచేసే




పాటలు, మనసుని తాకే పాటలు అరుదుగా వస్తాయి. అలాంటి అరుదైన గీతమే 'అన్న అంటేనే'. సోదరులుగా విజయ్ దేవరకొండ, సత్యదేవ్ కొత్తగా కనిపిస్తున్నారు. నిజ జీవితంలో అన్నదమ్ముల్లాగా తెరపై కనిపిస్తున్నారు. ఇద్దరూ తమదైన నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో పాటలోని భావోద్వేగ లోతుని చక్కగా పండించారు. ఈ గీతం తోబుట్టువుల ప్రేమకు పరిపూర్ణమైన నివాళిలా ఉంది. 'అన్న అంటేనే' గీతాన్ని అనిరుధ్ స్వరపరచడంతో పాటు ఆలపించడం విశేషం. తనదైన సంగీతంతో, గాత్రంతో అనిరుధ్ మరోసారి కట్టిపడేశారు. వరుస బ్లాక్‌బస్టర్ గీతాలను అందిస్తూ, పాట పాటకు తన స్థాయిని పెం చుకుంటూ వెళ్తున్న అనిరుధ్.. ఇప్పుడు ఈ భావోద్వేగ గీతంతో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. కృష్ణకాంత్ అందించిన సాహిత్యం అందరినీ కదిలించేలా ఉంది. ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్' కోసం అద్భుతమైన కథను ఎంచుకొని, ఆ కథను అంతే అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చి.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు.

# 'స్పిరిట్' బ్యూటిఫుల్ ఫిలిమ్.. పుండు మీద కారం చల్లిన త్రిప్తి!

స్పిరిట్ కాస్టింగ్ ఎంపిక విషయంలో దీపికతో సందీప్ వంగా విభేధాల గురించి చాలా చర్చ సాగుతోంది. దీపిక యారొగెన్సీ కారణంగా అవకాశం కోల్పోయిందని చాలా మంది భావిస్తున్నారు. ఇది కేవలం ఎనిమిది గంటల పనిదినం లేదా అదనపు పారితోషికం, లాభాల్లో వాటా కోరడం వంటి చిన్న విషయాలే కాదు... అంతకుమించి దీపిక ఫెమినిజాన్ని, బాసిజాన్ని ప్రదర్శించి చివరికి గొప్ప అవకాశం కోల్పోయిందని చెబుతున్నారు. ఇదిలా ఉండగానే పుండు మీద కారం చల్లినట్టు ఇప్పుడు త్రిప్తి దిమ్రీ లైన్ లో కొచ్చింది. ఈ బ్యూటీ చాలా సింపుల్ గా స్పిరిట్ గురించి ఒక కామెంట్ చేసింది. స్పిరిట్ బ్యూటిఫుల్ ఫిలిం! ఇందులో నేను నటిస్తున్నాను అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం మరో సౌత్ హీరో విశాల్ సరసన నటిస్తున్నానని పేర్కొన్న త్రిప్తి దిమ్రీ, ఆ సినిమా రిలీజ్ కి వస్తున్నందున దానిపైనే పూర్తిగా దృష్టి పెట్టానని తెలిపింది. ఆ తర్వాత వంగాస్ స్పిరిట్‌లో నటిస్తున్నానని తెలిపిన త్రిప్తి, ఇది బ్యూటిఫుల్ ఫిలిం అని పేర్కొంది. ఇదివరకూ వచ్చిన కథనాల ప్రకారం.. సెప్టెంబర్ లో స్పిరిట్ షూటింగ్ ప్రారంభం కానుంది. నిర్మాత ప్రణయ్ వంగా ఇప్పటికే దీనిని ఖరారు చేసారు. తాజా ఇంటర్వ్యూలో దీపిక ఎగ్జిట్ కి కారణం ఏమిటో ప్రస్తావించకుండానే .. బ్యూటిఫుల్ ఫిలింలో దీపిక అవకాశం కోల్పోయిందని చెప్పకనే చెప్పింది త్రిప్తి దిమ్రీ.





# రెండేళ్ల గ్యాప్ ..!

మెగా ఫ్యామిలీ నుంచి హీరోగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన సాయి దుర్గ తేజ్ కెరీర్ ఆరంభంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేశాడు. 2014లో పిల్లా నువ్వు లేని జీవితం సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన సాయి తేజ్ ఏడాదికి రెండు మూడు సినిమాల చొప్పున చేస్తూ వచ్చాడు. 2015లో రేయ్, సుబ్రమణ్యం ఫర్ సేల్, 2016లో సుప్రీం, తిక్క, 2017లో విన్నర్, నక్షత్రం, జవాన్ సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు. 2020 వరకు ఈయన వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తూనే వచ్చాడు. కానీ ఈ మధ్య కాలంలో ఈ మెగా హీరో సినిమాలు చూద్దామన్నా కనిపించడం లేదు. 2023లో చివరగా బ్రో సినిమాతో ఈ మెగా హీరో వచ్చాడు. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో సాయి దుర్గ తేజ్ ముఖ్య పాత్రలో నటించాడు. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆడలేదు. ఆ సినిమా తర్వాత సాయి తేజ్ వెంటనే సినిమాను కమిట్ కాలేదు. విరూపాక్ష సినిమాతో వంద కోట్ల క్లబ్‌లో చేరిన సాయి తేజ్ ఆ రేంజ్ సినిమా కోసం చాలా వెయిట్ చేశాడు. ఎట్టకేలకు సంబరాల యేటి గట్టు అనే సినిమాను మొదలు పెట్టాడు. ఆ సినిమా షురూ అయ్యి చాలా కాలం అయింది. ఈ ఏడాది ప్రథమార్థంలోనే సినిమా విడుదల చేయాలని భావించినప్పటికీ సాధ్యం కాలేదు. మొన్నటి వరకు సినిమాను సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో విడుదల చేయాలని భావిస్తున్నట్లు మేకర్స్ చెబుతూ వచ్చారు. కానీ ఇప్పుడు ఈ ఏడాదిలోనే సినిమా విడుదల సాధ్యం అయ్యేలా లేదు. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం సంబరాల యేటి గట్టు సినిమా విడుదల తేదీని మార్చబోతున్నారు. షూటింగ్ చివరి దశకు చేరుకున్నా కూడా విడుదల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. సోలో రిలీజ్ కోసం కాస్త ఎక్కువ సమయం వేచి చూడాలని భావిస్తున్నారు. ఇప్పటికే సాయి దుర్గ తేజ్ సినిమా వచ్చి చాలా కాలం అయింది. ఇప్పటి వరకు ఆయన నుంచి సినిమాలు మాత్రం రాలేదు. సాయి దుర్గ తేజ్ సినిమా వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు కొత్త సినిమాను విడుదల చేయక పోవడంతో మెగా ఫ్యాన్స్‌తో పాటు, రెగ్యులర్ ప్రేక్షకులు, మీడియా సర్కిల్స్ వారు ఈ మెగా హీరోపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.




# అమెరికాలో 'శంభాల' హవా..

## టీజర్ తోనే స్ట్రాంగ్ బజ్!

యంగ్ హీరో ఆది సాయికుమార్ తనదైన నటనతో వేరియేషన్ పాత్రల్లో కనిపిస్తూ అభిమానులకు మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల అతను ఎంచుకుంటున్న కథలు, కథానాయికలు కొత్తగా ఉండడమే కాకుండా, మార్కెట్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పుడు నటిస్తున్న శంభాల: ఎ మిస్టికల్ వరల్డ్ సినిమా టీజర్‌కు విదేశీ తెలుగు సభలో అద్భుత స్పందన లభించింది. ఈ సినిమాకు సంబంధించి పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి వైరల్ ట్రాక్ రికార్డు అందుకున్నాయి. ఈ చిత్రాన్ని యుగంధర్ ముని దర్శకత్వంలో షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మిస్తున్నారు. సినిమా పక్కా సూపర్ నేచురల్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగనుందని టీజర్ ద్వారా ఒక క్లారిటి అయితే ఇచ్చేశారు. ఆది పాత్రలో అంతరంగిక పోరాటం, విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అన్నీ ప్రేక్షకుల మనసును ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల విడుదలైన మేకింగ్ వీడియో కూడా సినిమాపై అంచనాలను పెంచింది. తాజాగా అమెరికాలో జరిగిన ప్రముఖ తెలుగు సంఘం నార్త్ అమెరికా తెలుగు సొసైటీ 2025 ఈవెంట్‌లో 'శంభాల' టీజర్‌ను ప్రదర్శించడం హైలైట్‌గా మారింది. టాలీవుడ్ ప్రముఖులు అల్లు అర్జున్, సమంత, శ్రీలీల, సుకుమార్ ఈ వేడుకలో పాల్గొనగా, సంగీత దర్శకుడు ఎస్ థమన్ లైవ్ స్టేజ్ పర్ఫామెన్స్ ఇచ్చారు. అదే సమయంలో థమన్ తాను ఆలపించిన నేపథ్య సంగీతంతో 'శంభాల' టీజర్‌ను ప్రదర్శించడం ప్రేక్షకులను ఆహ్లాదానికి గురిచేసింది. ఆదిని చూసి అందరూ చప్పట్లతో మద్దతు ఇచ్చారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613